# బీసీ, మైనార్టీ సంక్షేమం

1. సాధారణంగా బీసీలుగా ఎవరిని పేర్కొంటారు?

జ: **చేతివృత్తులపై ఆధారపడి జీవనోపాధి పొందేవారిని**

2. సామాజికంగా వెనుకబడినవారి అభివృద్ధికి ప్రత్యేక సదుపాయాలు కల్పించ వచ్చని పేర్కొనే అధికరణం?

జ: **అధికరణం–15 (4)**

3. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజ్యాం గంలో చేర్చిన ఏకైక అధికరణం?

జ: **అధికరణం – 340**

4. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం బీసీ కులాల సంఖ్య? **జ: 3743**

5. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం బీసీ జనాభా ఎంత? **జ: 52 శాతం**

6. మన రాష్ట్రంలో మొత్తం బీసీ కులాల సంఖ్య? **జ: సుమారు 93**

7. బీసీ కమిషన్ ఏర్పాటు గురించి తెలిపే అధికరణం?

జ: **అధికరణం–340**

8. బీసీల స్థితిగతుల అధ్యయనానికి వేసిన మొదటి కమిషన్?

జ: **కాకా కాలేకర్ కమిషన్–1953**

9. కాకా కలేకర్ కమిషన్ నివేదికను ఎప్పుడు సమర్పించింది?

జ: **1955లో**

10. బీసీల స్థితిగతుల అధ్యయనానికి 1978లో జనతా ప్రభుత్వం నియమించిన కమిటీ?

జ: **మండల్ కమిషన్ (మండల్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి)**

11. 1980లో బీపీ మండల్ కమిషన్ నివేదికను సమర్పించినపుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం?

జ: **కాంగ్రెస్ ప్రభుత్వం (ఇందిరాగాంధీ)**

12. ఓబీసీ రిజర్వేషన్లు ఎంత కల్పించాలని మండల కమిషన్ సిఫారసు చేసింది?

జ: **27 శాతం**

13. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం సంపన్న శ్రేణి (క్రిమీలెయర్) పరిధిలోకి ఎవరు వస్తారు?

జ: **1. రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న వారు**

**2. తల్లిదండ్రుల్లో ఒకరు గ్రేడ్–1 ఉద్యోగం చేస్తున్నవారు**

**3. తల్లిదండ్రులు ఇద్దరు గ్రేడ్–2 ఉద్యోగం చేస్తున్నవారు**

**4. ఆర్మీలో కల్నల్ ఆపై స్థాయి ఉద్యోగం చేస్తున్నవారు**

SAKSHI

**5. సంవత్సర ఆదాయం లక్ష కంటే ఎక్కువ గా మూడేళ్లు నిరంతరంగా పొందేవారు.**

14. మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయడానికి ప్రయత్నించిన మొదటి ప్రభుత్వం?

జ: **వీపీ సింగ్ ప్రభుత్వం – 1990**

15. మండల కమిషన్ సిఫారసు చేసిన ఓబీసీ లకు 27 శాతం రిజర్వేషన్‌ను అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం?

జ: **కాంగ్రెస్–1993(పీవీ నరసింహారావు ప్రభుత్వం)**

16. నిబంధన 340 ప్రకారం బీసీ కమిషన్ ఏర్పాటుకు చట్టాన్ని పార్లమెంట్ ఎప్పుడు రూపొందించింది ? **జ: 1992**

17. బీసీ కమిషన్ ఎప్పటి నుంచి పని చేయడం ప్రారంభించింది? **జ: ఏప్రిల్ 2, 1993**

18. బీసీ కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యుల సంఖ్య ఎంత? **జ: నలుగురు**

19. బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమిం చే అధికారం ఎవరికి ఉంది?

జ: **ప్రభుత్వం**

20. బీసీ కమిషన్ చైర్మన్ సభ్యుల పదవీ కాలం?

జ: **మూడేళ్లు**

21. ప్రస్తుత జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌గా ఎవరు పనిచేస్తున్నారు?

జ: **నారాయణరావు**

22. రాష్ట్ర బీసీ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1993లో**

23. మండల్ కేసు అని ఏ కేసును పేర్కొంటారు?

జ: **ఇందిరాసహాని వర్సెస్ ఉత్తరప్రదేశ్ – 1992**

24. అల్పసంఖ్యాకులను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు?

జ: **మతం, భాష**

25. 2007లో ప్రత్యేక అల్పసంఖ్యాకులుగా ఎవరిని నిర్ణయించారు?

జ: **జైనులను**

26. మతప్రాతిపదికన మైనార్టీలుగా ఎవరిని పేర్కొంటారు?

జ: **మహమ్మదీయులు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, జోరోస్ట్రియన్లను.**

27. భాషాపరమైన మైనార్టీలను ఏ విధంగా నిర్ణయిస్తారు?

జ: **భాష ఆధారంగా రాష్ట్ర, రాష్ట్రానికి విడిగా నిర్ణయిస్తారు.**

**ఉదా: మన రాష్ట్రంలో తెలుగుభాషాయే తరులను మైనార్టీలుగా పేర్కొంటారు.**

28. మైనార్టీల భాష, లిపి, సంస్కృతిని రక్షించుకోవచ్చని తెలిపే అధికరణం?

జ: **అధికరణం 29**

29. అల్ప సంఖ్యాకుడు అనే కారణంతో విద్యా సంస్థల్లో ప్రవేశం నిరాకరించరాదని పేర్కొనే అధికరణం?

**జ: అధికరణం-29**

30. అల్పసంఖ్యాకుల అభివృద్ధికి ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొనే అధికరణం?

**జ: అధికరణం-30**

31. మైనార్టీల రక్షణకు భారత రాజ్యాంగంలో చేర్చిన ప్రాథమిక హక్కు?

**జ: విద్యాసాంస్కృతిక హక్కు**

32. మైనార్టీలకు కనీసం ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలని పేర్కొనే అధికరణం?

**జ: అధికరణం-350 (ఎ)**

33. మైనార్టీలకు మాతృభాషలో విద్య అందించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఎవరు ఆజ్ఞాపించవచ్చు?

**జ: రాష్ట్రపతి**

34. అల్పసంఖ్యాకుల సమస్యల అధ్యయానికి రాష్ట్రపతి ప్రత్యేక అధికారిని లేదా కమిషన్ నియమించవచ్చని తెలిపే అధికరణం?

**జ: అధికరణం-350 (బి)**

35. మైనార్టీ కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ: 1978**

36. మైనార్టీ కమిషన్‌కు చట్టపరమైన గుర్తింపును ఎప్పుడు కల్పించారు?

**జ: 1993**

37. మైనార్టీ కమిషన్‌లో ఎంత మంది ఉంటారు?

**జ: చైర్మన్, డిప్యూటీ చైర్మన్, ఐదుగురు సభ్యులు**

38. జాతీయ మైనార్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించే, తొలగించే అధికారం ఎవరికి ఉంది?

**జ: కేంద్ర ప్రభుత్వం**

39. మైనార్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల పదవి కాలం ఎంత?

**జ: మూడేళ్లు**

40. మైనార్టీ కమిషన్ విధులకు ఉదాహరణ?

**జ: 1.మైనార్టీలకు సంబంధించిన రక్షణలు,**

**2.పార్లమెంట్ చట్టాల అమలు తీరు పరిశీలన,**

**3. మైనార్టీల ఫిర్యాదుల పరిశీలన,**

**4.మైనార్టీల స్థితగతులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది.**

41. మైనార్టీ కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించడానికి ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లు?

**జ: 103వ సవరణ బిల్లు (2005)**

42. జాతీయ మైనార్టీ కమిషన్ మొదటి అధ్యక్షుడు?

జ: **సర్దార్ అలీఖాన్**

43. రాష్ట్ర మైనార్టీ కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: **1984**

44. రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించే, తొలగించేది ఎవరు?

జ: **రాష్ట్ర ప్రభుత్వం**

45. ఆంగ్లో-ఇండియన్లకు సంబంధించి ప్రత్యేక రక్షణలు భారత రాజ్యాంగంలోని ఏ భాగంలో పేర్కొన్నారు?

జ: **XVIవ భాగం**

46. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి ఇద్దరు ఆంగ్లో-ఇండియన్లను లోక్‌సభకు నియమిస్తారు?

జ: **అధికరణం-331**

47. ఏ అధికరణం ప్రకారం గవర్నర్ ఒక ఆంగ్లోఇండియన్‌ను విధానసభకు నియమిస్తారు?

జ: **అధికరణం-333**

48. మైనార్టీ స్థితిగతుల అధ్యయనానికి 2005లో యూపీఏ ప్రభుత్వం నియమించిన కమిటీ?

జ: **రాజేంద్ర సచార్ కమిటీ**

49. రాజేంద్రసచార్ కమిటీ నివేదికను ఎప్పుడు సమర్పించింది?

జ: **2006**

50. సచార్ కమిటీ ప్రధాన సూచనలు?

జ: **1. స్థానిక ప్రభుత్వాలతో నియామకం ద్వారా ప్రాతినిధ్యం కల్పించడం**

**2. పోలీస్, సైన్యం వంటి రంగాల్లో వీరి శాతాన్ని పెంచడం**

**3. బ్యాంకింగ్, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇవ్వడం**

**4. సామాజిక, మతపరమైన వర్గాల ప్రాథమిక సమాచారాన్ని సేకరించి, దాని ప్రాతిపదికన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం మొదలైనవి**

51. ఏ కమిటీ సిఫారసు మేరకు మైనార్టీల సంక్షేమానికి 15 సూత్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు?

జ: **రాజేంద్రసచార్ కమిటీ**

52. మైనార్టీల విద్య, ఉద్యోగ స్థితిగతుల అధ్యయనానికి 2007లో నియమించిన కమిటీ?

జ: **రంగనాథ్ మిశ్రా కమిటీ**

53. రంగనాథ్ మిశ్రా కమిటీ మైనార్టీలకు ఎంత రిజర్వేషన్‌కు కల్పించాలని సిఫారసు చేసింది?

జ: **15 శాతం**

54. మైనార్టీలకు 15 శాతం రిజర్వేషన్‌ను కల్పించడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లపై ఎంత శాతం కోత విధించాలని సిఫారసు చేసింది?

జ: **ఎస్సీ, ఎస్టీ - 7 శాతం, బీసీ - 8 శాతం**

55. మైనార్టీ కమిషన్ తన నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

**జ: ప్రభుత్వం**

56. రాష్ట్ర బీసీ కమిషన్ నివేదికను ఎవరికి సమర్పిస్తుంది?

**జ: రాష్ట్ర ప్రభుత్వం**

57. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశం మైనార్టీల జనాభా ఎంత?

**జ: 18.42 శాతం**

58. మన దేశంలో జోరాష్ట్రియన్ల (పారిస్సీయన్ల) జనాభా శాతమెంత?

**జ: 0.1 శాతం**

59. మన దేశంలో బౌద్ధులు అధికంగా ఉండే రాష్ట్రం?

**జ: మహారాష్ట్ర**

60. మన దేశంలో జైనులు అధికంగా ఉండే రాష్ట్రం?

**జ: రాజస్థాన్**

61. మైనార్టీ విద్యా సంస్థలకు కూడా ఇతర విద్యా సంస్థలకు అందించినట్లు ఆర్థిక సహాయం అందించాలని పేర్కొనే అధికరణ? **జ: అధికరణం–30**

## 2008, గ్రూప్-2లో అడిగిన ప్రశ్నలు

**1. 1980లో నివేదిక సమర్పించిన రెండో వెనుకబడిన తరగతుల సంఘానికి అధ్యక్షుడు?**

1) బీపీ మండల్ 2) కాకా కాలేకర్

3) ఇంద్ర సహాని 4) పొన్ను స్వామి

**సమాధానం:1**

**2. భారత రాజ్యాంగంలోని 340వ అధికరణం దేన్ని తెలుపుతుంది?**

1) షెడ్యూల్డ్ కులాల సంక్షేమం

2) షెడ్యూల్డ్ తెగల సంక్షేమం

3) అల్పవర్గాల సంక్షేమం

4) ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం

**సమాధానం: 4**

**3. వెనుకబడిన తరగతుల కోసం మండల్ కమిషన్‌ను నియమించిన ప్రభుత్వం?**

1) జనతా 2) జనతాదళ్

3) కాంగ్రెస్ 4) ఎన్‌డీఏ

**సమాధానం:1**

**4. భారతదేశంలో నివశిస్తున్న ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యారంగ స్థితిగతులపై నివేదికను తయారు**

SAKSHI

**చేయడానికి 2005లో ఉన్నతస్థాయి సంఘాన్ని నియమించారు. ఈ సంఘం 2006లో నివేదిక సమర్పించింది. దీనికి అధ్యక్షులు ఎవరు?**

1) అక్తర్ మజీద్ 2) రాజేంద్ర సచార్

3) ఎంఏ బాసిత్

4) సయ్యద్ హమీద్

**సమాధానం:2**

SAKSHI